# సొంత నిధులతో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు: శశిధర్ రెడ్డి దాతృత్వం

**- ఎన్ఆర్ఐ కాలనీ పార్కులో విద్యుత్ దీపాలను ప్రారంభించిన అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు**



**అమీన్ పూర్ ఫిబ్రవరి: 22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రజల అవసరాలే ధ్యేయంగా అమీన్ పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. బీరంగూడ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీ పార్కులో సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ఆది వారం ఘనంగా ప్రారంభించారు. కాలనీలోని పార్కులో సరైన వెలుతురు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన శశిధర్ రెడ్డి, తన సొంత ఖర్చులతో అత్యాధునిక హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ప్రజల సేవలో ఉండటమే తన లక్ష్యమని, మున్ముందు కాలనీల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. చీకటిగా ఉన్న పార్కులో వెలుతురు సౌకర్యం కల్పిం చడంపై ఎన్ఆర్ఐ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్ మరియు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా, ప్రజల కష్టాలను గుర్తించి స్వచ్ఛందంగా అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, చుక్క రెడ్డి, రాము, మల్ల రావ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ యాదవ్, యదుల్, మస్తాన్ నాయుడుతో పాటు అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డితో కలిసి ఫ్రైడ్ పార్క్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం.**





**అమీన్‌పూర్ ఫిబ్రవరి : 22 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఫ్రైడ్ పార్క్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆదివారం ఉదయం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "పటాన్‌చెరు నియోజకవర్గంలో అమీన్‌పూర్ డివిజన్ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. కొత్తగా ఏర్పాటవుతున్న ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోంది. కాలనీవాసుల సామాజిక అవసరాల కోసం కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. రాబోయే రోజుల్లో అమీన్‌పూర్‌ను అన్ని హంగులతో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి నాయకత్వంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎమ్మెల్యే గారు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ, కాలనీల సమస్యల పరిష్కారానికి ఎంతో సహకరిస్తున్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, కాలనీ అసోసియేషన్లతో సమన్వయం చేసుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళ్తాం" అని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు: ఫ్రైడ్ పార్క్ కాలనీలో కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గారిని, పాండురంగా రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కృష్ణ, ఉపేందర్ రెడ్డి, గోపాల్, తలారి రాములు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# నూతన రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే .





**పటాన్ చెరు ఫిబ్రవరి: 22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివ పంచాయతం రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నా మని ఆయన తెలిపారు. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, రాములు, గోపాల్, నగేష్, శ్రీకాంత్,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేగుంట గ్రామంలో విషాద సంఘటన

**- భార్యను చంపి పరారైన భర్త**






**చేగుంట ఫిబ్రవరి 22 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం చేగుంట గ్రామంలోని విషాదం చోటుచేసుకుంది చేగుంట వెంకటేశ్వర టెంపుల్ వద్ద ఉప్పరి వరలక్ష్మి భర్త త్రిమూర్తులు వయస్సు 33 సంవత్సరాలు కులము ఉప్పరి వృత్తి ప్రవేట్ జాబు నెల్లూరు జిల్లాకు చెందిన త్రిమూర్తులతో 2015 లో వివాహం జరిగింది అప్పటినుండి త్రిమూర్తులు ఇల్లరికం వచ్చాడు చేగుంట లోనే ఉంటూ జీవిస్తున్నాడు వీరికి ఒక కొడుకు సంతానం కలిగాడు నిన్న మధ్య రాత్రి మృత్యురాలు తన ఇంట్లో పండుకొని ఉండంగా మృతురాలి భర్త త్రిమూర్తులు పారతో మృతి రాలు తలపై కొట్టి చంపాడు ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడు సెల్ ఫోను ఇంట్లో డబ్బులు తీసుకొని పరారీ అయినాడు ఇట్టి విషయంలో మృతి ర్యాలీ అక్క ఉప్పరి సంతోషి భర్త సాయిబాబా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశారు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు దర్యాప్తు ప్రారంభించారు

# ఎక్సలెంట్ సెక్రెటరీ అవార్డు అందుకున్న రజనకు రామచంద్రం.



**చేగుంట ఫిబ్రవరి 22 మెదక్ టుడే న్యూస్**
లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320డి ఎంపోవర్ అవార్డ్స్ నైట్ 2024-2025 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉత్తమ సేవలు చేసిన వారికి అవార్డ్స్ కార్యక్రమం ను పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపాటి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని లయన్స్ భవన్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ చేగుంట కి చెందిన రజనకు రామచంద్రం సెక్రెటరీ గా ఉండి క్లబ్ చేసిన సర్వీస్ ఆక్టివిటీస్ ను నెలవారి రిపోర్ట్స్ డిస్ట్రిక్ట్ కి విధిగా ఆన్లైన్ ద్వారా పంపించి 150 లయన్స్ క్లబ్లలో ముందస్తుగా రిపోర్ట్స్ పంపించడం లో ముఖ్య భూమిక పోశించిన రజనకు రామచంద్రంకు ఎక్సలెంట్ సెక్రటరీ అవార్డు గవర్న ర్ లయన్ అమర్నాథ్ రావు, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నగేష్ పంపా టి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. నా యొక్క సేవలు గుర్తించి అవార్డు ప్రధానం చేసినటువంటి నగేష్ పంపాటి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో జెడ్ సి ఆకుల సుఖేందర్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ద్యావ లింగమూర్తి,ఫాస్ట్ ప్రెసిడె ంట్లు దాసోజు వీరబ్రహ్మం బుర్కా నాగరాజు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో గంజాయి విక్రేత అరెస్ట్: 2 కిలోల గంజాయి స్వాధీనం




**పటాన్‌చెరు ఫిబ్రవరి :22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాద్ నుండి పటాన్‌చెరుకు గంజాయి తరలిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి రెండు కిలోల ఎండు గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటన వివరాలు:శనివారం (ఫిబ్రవరి 21) మధ్యాహ్నం సుమారు 3:00 గంటల ప్రాంతంలో, మెరూన్ కలర్ బ్యాగుతో ఒక వ్యక్తి గంజాయి తరలిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పటాన్‌చెరు బస్టాండ్ వద్ద నిఘా ఉంచారు. అనుమానాస్పదంగా కనిపించిన ఒక వృద్ధుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడి నేపథ్యంపోలీసుల విచారణలో నిందితుడు ఒడిస్సా రాష్ట్రం, మల్కానిగిరి జిల్లా, బెజంగివాడ గ్రామానికి చెందిన చిత్తరంజన్ మండల్ (61) గా గుర్తించారు. తన గ్రామ సమీపంలోని గుట్టలపై ఒక వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.
తెలంగాణలో గంజాయికి ఉన్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని, ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశంతో దీనిని తరలిస్తున్నట్లు తెలిపాడు. తనిఖీల్లో దొరకకుండా ఉండేందుకు మెరూన్ కలర్ బ్యాగులోని బట్టల మధ్య గంజాయిని అత్యంత రహస్యంగా దాచి ఉంచాడు.
కేసు నమోదు:నిందితుడి వద్ద నుంచి 2 కిలోల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు..

# లయన్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ జిల్లా చైర్ పర్సన్ అవార్డు ను అందుకున్న ఆకుల సుఖేందర్



**చేగుంట ఫిబ్రవరి22 మెదక్ టుడే న్యూస్**
చేగుంట లయన్స్ క్లబ్ నుండి జిల్లా స్థాయిలో 2024 మరియు 2025 ఉత్తమ జిల్లా చైర్ పర్సన్ అవార్డును డిస్ట్రిక్ గవర్నర్ లయన్ నాగేష్ పంపాటి చేతులమీదుగా సికింద్రబాద్ లోని లయన్స్ భవనంలో అందుకోవడం జరిగింది ఈ అవార్డు ను పలు సేవా కార్యక్రమాలు చేసిందుకు అవి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరాలు నిర్వహించి బడుగు, బలహీన వర్గాలకు,పేదవారికి చేసిన సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డును అందించడం జరిగింది అని గవర్నర్ నాగేష్ పంపాటి సభా వేదికపై అన్నారు, ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డుతో నాలో సేవాభావం పెంపొందించడం జరిగిందని లయన్ ఆకుల సుఖేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ద్యవ లింగమూర్తి, బుర్క నాగరాజు,రాజునకు రామచంద్రం,న్యాలపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ విజేతలకు ట్రోఫీలు అందజేసిన మాద్రి పృథ్వీరాజ్

**- వివేకానంద ఇండోర్ స్టేడియం 21వ వార్షికోత్సవ వేడుకలు**






**పటాన్‌చెరు ఫిబ్రవరి : 22(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణం జేపీ కాలనీ జీహెచ్‌ఎంసీ డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద ఇండోర్ స్టేడియం 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నర్లకు ట్రోఫీలు బహూకరించారు. క్రీడల్లో యువత రాణించాలి:ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. 2003లో తన తండ్రి దేవేందర్ రాజు సర్పంచ్‌గా ఉన్న సమయంలో ఈ వివేకానంద ఇండోర్ స్టేడియాన్ని నిర్మించినట్లు గుర్తు చేశారు. ఈ స్టేడియం ద్వారా ఎంతో మంది యువకులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ స్టేడియాన్ని ఒక చక్కని అకాడమీగా తీర్చిదిద్ది, విద్యార్థులకు, చిన్నారులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, అన్వర్, భాస్కర్, ప్రవీణ్, భాను, రాజు, టోర్నమెంట్ నిర్వాహకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు.

